## మంత్రికి సంపూర్ణ మద్దతు

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 27 : కరువు వలసలతో తీవ్రంగా ఇబ్బందులు పడిన మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ మేదావుల సంఘం నాయకులు తెలిపారు. సోమవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలో బీసీలకు స్థలాలు కేటాయించి కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, అట్టడుగున ఉన్న బీసీ వర్గాలకు బీసీ బంధు, అందించి వారి ఉన్నతికి తోడుగా నిలిచారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పాండురంగం, కార్యదర్శి ప్రభాకర్, భాను ప్రతాప్, మల్లికార్జున్, సారంగపాణి, రవికుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## 'భారీ మెజార్టీతో గెలిపిద్దాం'

పాలమూరు, నవంబర్ 27 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూర్, కోడూరు తండా, కోటకదిర, మాచన్‌పల్లి, జమిస్తాపూర్, ఓబులాయలపల్లి ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ, రవీందర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, సర్పంచులు మంగమ్మ, రాంచంద్రయ్య, మల్లికార్జున్‌రెడ్డి, మల్లురమ్య, చంద్రకళ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

రాజాపూర్, నవంబర్ 27 : కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే మనకు మునపటి కష్టాలు వస్తాయని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం తిర్మలాపూర్‌లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మారోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పుల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్, నర్సింహులు, చంద్రయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ అభ్యర్థికే మా మద్దతు

◆ ఆత్మీయ సమ్మేళనంలో

### న్యాయవాదుల ఏకగ్రీవ తీర్మానం

జడ్చర్ల, నవంబర్ 27 : జడ్చర్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీ.లక్ష్మారెడ్డికే తమ మద్దతు ఉంటుందని జడ్చర్ల కోర్టు న్యాయవాదులు తెలిపారు. ఆదివారం రాత్రి జడ్చర్లలో న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి న్యాయవాదులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వేశ్వర్, మాజీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, జంగయ్య, ధృవ, శంకరాచారి, శివకుమార్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ న్యాయవాదులకు ఎంతో సహాయం చేశారన్నారు. న్యాయవాదుల కోసం రూ.100కోట్లు వెల్ఫేర్ ఫండ్, న్యాయవాదుల కుటుంబాలకు హెల్త్‌కార్డులు ఇచ్చారని తెలిపారు. జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి న్యాయవాదులు ఏది అడిగినా కాదనకుండా ఇచ్చారని, ఎల్లప్పుడు న్యాయవాదులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంటే ఉంటూ మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదిరెడ్డి, ప్రశాంత్, రాములు, మురళి, ఇష్తేకారొద్దీన్, పాల్గొన్నారు.

నవాబ్‌పేట : కొల్లూరులో చెర్లకోల తిప్పుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి




◆ మోసపోయి ఓటేస్తే...గోస పడతాం
◆ కాంగ్రెస్‌ను గెలిపిస్తే కటిక చీకటే
◆ తాగునీటి కోసం మళ్లీ జాగారం చేయాలి
◆ త్వరలోనే కొల్లూరును మండలం చేస్తా
◆ అనిరుధ్‌రెడ్డి ఇచ్చే చెక్కులకు అకౌంట్లే లేవు
◆ ప్రచార సభల్లో ఎమ్మెల్యే డా.సీ.లక్ష్మారెడ్డి

# ప్రతిపక్షాలను నమ్మి ఆగం కావద్దు

నవాబ్‌పేట, నవంబర్ 27 : కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్ధపు హామీలను నమ్మి మోసపోయి ఓటేస్తే ప్రజలంతా గోస పడతారని జడ్చర్ల బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కొల్లూరు, కేశవరావుపల్లి, పోమాల, తిమ్మయ్యపల్లి, పుట్టోనిపల్లితండా, కామారం, పల్లెగడ్డ, గురుకుంట, ధర్పల్లి, జంగమయ్యపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లోపాల్గొని ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లోఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంటు నిలిచిపోతుందని తెలిపారు. తాగునీటి కోసం మహిళలు మళ్లీ రాత్రి వేళల్లో జాగారం చేయాల్సిన పరిస్థితులు వస్తాయని తెలిపారు. 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ దద్దమ్మలు గ్రామాల్లోని ప్రజలకు కనీసం తాగునీరు కూడా ఇవ్వలేక పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూ దొంగ చెక్కులిచ్చి ప్రజలను మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. గ్రామాల్లో దేవాలయాల నిర్మాణానికి చెక్కులు ఇస్తున్నాడని.. తీరా గ్రామస్తులు బ్యాంకులకు వెళ్లి చూస్తే అక్కడ చెక్కుకు సంబంధించి అకౌంట్ కూడా లేదని విమర్శించారు. మూడో సారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కొల్లూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చందర్‌నాయక్, సర్పంచులు సౌజన్య, రజిని, కృష్ణయ్య, యాదమ్మ, తరుణ్‌నాయక్, చెన్నమ్మ, లక్ష్మమ్మ, వెంకటేశ్, ఎంపీటీసీ ఊర్మిళాదేవి, కోఆప్షన్ మండల సభ్యులు తాహెర్, మాజీ జెడ్పీటీసీ ఇందిరాదేవి, మాజీ ఎంపీపీ శీనయ్య, నాయకులు నాగిరెడ్డి, అబ్దుల్లా, రఘు, లక్ష్మయ్య, రఘుగౌడ్, నవనీతరావు, రమేశ్, శ్రీనివాస్‌యాదవ్, రాములునాయక్, నర్సింహులు, రవి, ఎర్రోళ్ల శ్రీను, రాజు, జంగయ్య పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 27 : ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాటలు నమ్మి ఆగం కావద్దని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని మారు వొద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వీరన్నపల్లి, ఉడిత్యాల, ఈదమ్మగడ్డతండా, పెద్దాయపల్లి, శేరిగూడ, నందారం, బాలానగర్, తిరుమలగిరి, చిన్నరేవల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ మండల నాయకులతో కలిసి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందన్నారు. అదేవిధంగా ఉడిత్యాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు స్లోమానాయక్ ఆధ్వర్యంలో కుంటలోనిపుత్తం డాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


బాలానగర్ : ఉడిత్యాల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


జడ్చర్లటౌన్ : నిమ్మబావిగడ్డలో ప్రచారం చేసిన ఎమ్మెల్యే కూతురు స్ఫూర్తి


మిడ్జిల్ : మసిగుండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

## అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్ రావాలి

◆ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి


జడ్చర్ల టౌన్, నవంబర్ 27 : అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం కేసీఆర్ కావాలని జడ్చర్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 18వ, 19వ వార్డుల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి ఇంటింటి ప్రచారం చేశారు. స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆమె గడపగడప తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలొస్తాయని బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. జడ్చర్లను అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మరోసారి ఆశీర్వాదించాలని, కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దానిష్, మాజీ ఎంపీపీ లక్ష్మి, శంకర్‌నాయక్, నాయకులు ఇష్తేకార్, శ్రీనివాస్, అనసూయ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నమ్మితే మళ్లీ పాత రోజులే..

మిడ్జిల్, నవంబర్ 27 : కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మితే మళ్లీ పాత రోజులు వస్తాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం తోపాటు మున్ననూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమమని, పని చేసే ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. మండల కేంద్రంలో డప్పు చప్పులు, మహిళలు బోనాలు, మంగళహారతిలతో ఘనంగా స్వాగతం పలికారు. మీ గ్రామంలో చేసిన అభివృద్ధి చూడండి. రైతుల కోసం 24గంటల కరెంట్, కల్యాణలక్ష్మి, ఆసర పింఛన్లు, రైతుబీమా, బీసీ బంధు, ఉచిత కుట్టుమిషన్లు, సీఎం రిలీఫ్ ఫండ్, ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అమర్నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం తోపాటు మసిగుండ్లపల్లి, బోయిన్‌పల్లి, వేముల, వాడ్యాల్, కొత్తపల్లి, రాణిపేట గ్రామాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను ఇంటింటికీ పంచుతూ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడో సారి ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అశ్వక్, చెన్నయ్య, ఉప సర్పంచ్ మతిన్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు తిరుపతి, నాయకులు శ్రీకాంత్, యాదయ్య, ఆంజనేయులు, శ్రీనయ్య, నరింహా, జంగిలయ్య, పాల్గొన్నారు.

### ప్రచారంలో జోరుపెంచిన బీఆర్‌ఎస్

జడ్చర్ల, నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ తన ఎన్నికల ప్రచారం జోరును పెంచింది. జడ్చర్ల మండలంలోని దేవుని గుట్టతండా, కిష్టంపల్లి, మాచారం, గొల్లపల్లి, చిన్న ఆదిరాల, కొల్లోనిమోర్ల తండా, తుప్డగడ్డ తండా, వాయిల్‌గడ్డ, శిఖర్‌గానిపల్లి, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ శ్రేణులు, సర్పంచులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ బీదప్రజల అభ్యున్నతికి ఎన్నో పథకాలను తీసుకొచ్చి అమలు చేశారన్నారు. మంగళవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో దేవునిగుట్ట సర్పంచ్ రాములునాయక్, కిష్టంపల్లి సర్పంచ్ రామకృష్ణారెడ్డి, సరిత, రాజేశ్వర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మమతానవీన్‌రెడ్డి, ఇంతియాజ్‌ఖాన్, నాగిరెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.


బాలానగర్ : గౌతాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు